క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



రాజంపేట: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కర్రోళ్ల శ్రీకాంత్ కుటుంబాన్ని ఆయన మిత్రులు ఆదుకున్నారు. 2012–13 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు శ్రీకాంత్ కుటుంబానికి రూ.22500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీకాంత్ ఇలా అకాలంగా మరణించడం తమ మనసులను కలిచివేసిందన్నారు. మధు, నరేష్, శ్రీను, కిషోర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..



రాజంపేట: పొందుర్తి గ్రామ కళాకారుడు మిద్దె రమేష్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కుమారుడు బీఆర్ఎస్ నాయకులు గంప శశాంక్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కంకణాల శ్రీధర్, కంకణాల రవీందర్, రాములు, లింగం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు



భిక్కనూరు: మండలంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మి వేంకటేశ్వరాలయ అభివృద్ధికి ఇద్దరు భక్తులు సోమవారం విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన వీరమల్లి వేణు రూ.11,116, భరత్‌కుమార్ ' రూ.11,116 ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరిని ఆలయ పాలక మండలి చైర్మన్ తాటిపల్లి సిద్దరాములు ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఆలయ పూజారీ వెంకట కృష్ణ పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా నరేందర్



సదాశివనగర్(ఎల్లారెడ్డి): సదాశివనగర్ గంగపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడిగా తోకల నరేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా తోకల నడ్పి రాజు, ప్రధాన కార్యదర్శిగా తోకల శ్యామ్‌ప్రసాద్, డైరెక్టర్లుగా చిన్నరాజు, లింగం, కుప్రియాల బాబయ్య, గంగారాం, లింగం, బాల్ కిషన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నరేందర్ మాట్లాడుతూ.. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై ఉన్న నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బోరు మోటారు మంజూరు



మాచారెడ్డి: పాల్వంచ మండలం ఇసాయిపేటలో సోమవారం బోరు మోటారు బిగించారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని సంప్రదించగా బోరు మోటారు మంజూరు చేయించినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహాచారి తెలిపారు. బోరు మోటారు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నాయకులు నారాయణ, లింగం, వెంకటేష్, సాంబయాదవ్, లింబాద్రి, రమేష్, రవి రాజయ్య, శ్రీనివాస్, స్వామి, శ్రీశైలం, బాలయ్య ఉన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ప్రభుత్వ కుంటల స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై తగిన చర్యలను తీసుకోవాలని కోరుతూ రైతులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు సోమవారం వినతి పత్రం అందించారు. పట్టణంలోని రాజుల కుంట, నాగన్నకుంటలో అక్రమంగా ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని, కబ్జా చేసిన వారిపై తగిన చర్యలను తీసుకోవాలని వారు విన్నవించారు. రైతులు రవి, రాంచందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



ఎల్లారెడ్డిలో సామూహిక ప్రార్థనలు



బీర్కూర్‌లో..



బిచ్కుందలో ..



లింగంపేటలో..



సదాశివనగర్‌లో..



పద్మాజీవాడిలో.. బాలుడు



తాడ్వాయి మండలంలోని చందాపూర్‌లో..



నాగిరెడ్డిపేటలో ..



దోమకొండలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న వివిధ పార్టీల నేతలు



రాజంపేటలో..

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ



బాన్సువాడలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తుంకిపల్లిలో..



పిట్లం ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీలు



పెద్దకొడప్‌గల్‌లో..

జిల్లా వ్యాప్తంగా సోమవారం బక్రీద్(ఈద్–ఉల్– అదా) పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం వేళ గ్రామ, పట్టణ శివారుల్లోని ఈద్గాల వద్దకు వెళ్లి సామూహికంగా ప్రార్థనలు నిర్వహించారు. పలువురు వారి పూర్వీకుల సమాధులపై పూలను ఉంచి నివాళులర్పించారు. మత పెద్దలు పండుగ విశిష్టతను, ఇస్లాం నియమాలను వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఈద్గాల వద్దకు చేరుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా చేసిన సేమియా వంటకాలను బంధుమిత్రులకు పంచి పెట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



నస్రుల్లాబాద్‌లో..



మాచారెడ్డిలో .. చిన్నారులు



కోనాపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న గ్రామస్తులు



బోర్లంలో ప్రార్థనలు చదువుతున్న మతగురువు



మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హఫీజ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్



మహమ్మద్‌నగర్‌లో..

షబ్బీర్‌అలీకి బక్రీద్ శుభాకాంక్షలు



జ్ఞాపిక అందజేస్తున్న కాంగ్రెస్ నేత గంప కృష్ణ



శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్‌పర్సన్ ఇందుప్రియ

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీకి బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ నేతలు జిల్లా వ్యాప్తంగా శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడారు. త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని, త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండగ విశ్వమానవాళికి అందిస్తున్నదని తెలిపారు. సకల మత విశ్వాసాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ దేశంలో, రాష్ట్రంలో పాలన కొనసాగాలని, ప్రజలందరూ శాంతి సామరస్యాలతో జీవించాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్య సేవలు



ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో సరిపడా వైద్యులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి సరిపడా నిధులను మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్, వైద్యులు శ్రావణ్‌కుమార్, జెడ్పీటీసీ ఊషాగౌడ్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిబాబా, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గోపికృష్ణ, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్ తదితరులున్నారు.

సమాచారం..

నేడు చుక్కాపూర్ లో నరసింహ హోమం

మాచారెడ్డి: చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు సోమవారం తెలిపారు. హోమంలో పాల్గొను జంటలు రూ.500లు చెల్లించి సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని కోరారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించనున్నారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ప్రతీ మూడు నెలలకొకసారి నిర్వహించే సమావేశం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేశారు. ప్రస్తుతం కోడ్ ముగియడంతో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. నెల రోజుల క్రితం బాన్సువాడలో వెలుస్తున్న వెంచర్లపై మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నిర్వహించే సమావేశంలో అక్రమ వెంచర్లు, 10 శాతం మున్సిపల్ స్థలాల కబ్జాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఆధ్యాత్మికం

పంచముఖి శివలింగాలయంలో ప్రత్యేక పూజలు



నస్రుల్లాబాద్(బాన్సువాడ): నెమ్లి గ్రామంలోని పంచముఖి శివలింగాలయంలో సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని పంచముఖ లింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకం నిర్వహించారు.

నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణం



గాలీపూర్‌లోని పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న అదనపు గదులు

- ఒకే గదిలో రెండు, మూడు తరగతులు నిర్వహిస్తున్న వైనం
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు నిధుల కొరత, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా అదనపు గదుల నిర్మాణ పనులు అర్థంతరంగా నిలిచాయి. ఉన్న తరగతి గదులు కూల్చడంతో ఒకే గదిలో రెండు, మూడు తరగతుల విద్యార్థులకు విద్యా బోధన చేయడం కష్టంగా మారింది. మహమ్మద్ నగర్ మండలంలోని గాలీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 80 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే ఆ పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో చెట్ల కింద, వరండాల్లో చదువులు కొనసాగిస్తున్నారు. పాఠశాలలో గదుల కొరతను తీర్చేందుకు రెండేళ్ల కిందట జిల్లా పరిషత్ ద్వారా రూ. 20 లక్షలు మంజూరు చేశారు. రెండు అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఏడాది కిందట గదుల నిర్మాణ పనులు ప్రారంభించారు. వచ్చిన నిధులతో అదనపు గదుల నిర్మాణ పనులు చేపట్టారు. ఆ నిధులు సరిపోకపోవడంతో నిర్మాణ పనులు అర్థంతరంగా నిలిపి వేశారు. గదుల నిర్మాణానికి సరిపడా నిధులు ఇవ్వాలని గ్రామస్తులు, అధికారులను పలుమార్లు విన్నవించుకున్నారు. కానీ అధికార యంత్రాంగం నిధులు ఇంకా మంజూరు చేయలేదు. అధికారులు ఇకనైనా స్పందించి ఉన్నత పాఠశాలలో అర్థంతరంగా నిలిచిన అదనపు గదుల నిర్మాణ పనులకు సరిపడా నిధులు మంజూరు చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యోగా శిక్షణ కేంద్రం ప్రారంభం

రుద్రూర్: మండల కేంద్రంలో పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని సోమవారం పతంజలి యోగా సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మహాజన్ విశ్వనాథ్ ప్రారంభించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. మరో నాలుగు రోజులు శిబిరం కొనసాగుతుందని అసక్తి గల వారు ఆర్గనైజర్లను సంప్రదించాలని కోరారు. సమితి ప్రతినిధులు మోహన్, పురుషోత్తం, బాలరాజు, యోగి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో భజనలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కృష్ణాజీవాడి గ్రామంలో గల రాజరాజేశ్వరాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని గుండంలో పవిత్ర స్నానాలు చేశారు. అనంతరం శివలింగానికి పాలాభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. భగవన్నామ సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. తాడ్వాయి, కామారెడ్డి మండలాలకు చెందిన భక్తులు ఈ ఆలయానికి తరలివచ్చారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం బోధన్‌కు చెందిన వల్లూరి జ్యోతి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ట్రస్టు అధ్యక్షులు గిరి శంకర్‌రెడ్డి, బాల గంగాధర్, నాగశ్రీ, రంజిత్ కుమార్, లాస్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ప్రజావాణి

బాన్సువాడ : బీర్కూర్ విద్యుత్ ఉప కేంద్రం వద్ద సోమవారం విద్యుత్ సమస్యలపై ఏఈ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు తెలిపిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. ఇకపై ప్రతీ సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఏఈ తెలిపారు.

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్): స్థానిక విద్యుత్ కార్యాలయంలో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఏఈ పవన్ కుమార్, సబ్ ఇంజనీయర్ ప్రశాంత్ వినతులు స్వీకరించారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించినట్లు ట్రాన్స్‌కో ఏఈలు సాయినాథ్, హరీష్‌రావు తెలిపారు. కామారెడ్డి ఎస్ఈ ఆదేశాల మేరకు విద్యుత్ ప్రజావాణి ప్రతీ సోమవారం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్, లింగంపేట సబ్‌డివిజన్‌లో విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం లింగంపేట సబ్‌స్టేషన్‌లో ప్రతి సోమవారం దరఖాస్తు చేసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మండల కేంద్రంలోని మత్తడికింది పల్లె నుంచి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు.



లింగంపేట: ప్రజావాణిలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

ఎల్లారెడ్డిలో 10 ఫిర్యాదులు



ఎల్లారెడ్డిలో వినతులు స్వీకరిస్తున్న డీఈ గణేష్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో పది ఫిర్యాదులు వచ్చినట్లు డీఈ గణేష్ సోమవారం తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి వాటిని పరిష్కరిస్తామని చెప్పారు.